క్లుప్తంగా

కిడ్నీ వ్యాధులపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ యూరాలజీ డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి ఆదివారం కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి ముఖ్యంగా 50- 60 ఏళ్ల వారికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనుమానం ఉన్న వారు వైద్యులను సంప్రదించాలన్నారు. పీఎస్‌ఏ టెస్ట్‌లు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 150 మంది వాకర్స్‌తో పాటు అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కార్యదర్శి స్వర్ణ రమేష్‌బాబు, ఆరి ప్రసాద్, చింతల అమరేందర్ రెడ్డి, రాఘవేంద్రశెట్టి, డాక్టర్ అంకిరెడ్డి, డాక్టర్ సత్యనాథ్, గోపీనాథ్, పొన్నం రవిచంద్ర, గఫార్, చంద్రమోహన్, సుబ్బరామిరెడ్డి, ఎస్.సుబ్బరాజు, నారాయణరావు పాల్గొన్నారు.

సామగ్రి బహూకరణ



నెల్లూరు(బృందావనం) : క్రాంతినగర్‌లోని శ్రీశివ కేశవుల దేవస్థానానికి నగరంలోని టెక్కెమిట్టకు చెందిన టీవీ సుబ్బారావు, టి.శారదమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కుటుంబసభ్యులు రూ.30 వేల విలువ చేసే సామగ్రిని శనివారం అందజేశారు. ఆలయానికి అవసరమైన మైక్‌సెట్ స్పీకర్లు, పడి అయ్యప్పపూజా సామగ్రిని అందించారు. కుటుంబ సభ్యులు మురళి, కల్యాణి, ప్రసూన, నారాయణ, మాలిని పాల్గొన్నారు.

నెల్లూరు ఏసీ కూరగాయల మార్కెట్ సమీపంలో నో పార్కింగ్ ప్రదేశంలో నిలిపిన వాహనాలు





ట్రాఫిక్ భూతం.. ప్రయాణికులకు శాపం

- పేరుకే నో పార్కింగ్ బోర్డులు
- ట్రంక్‌రోడ్డు, స్టోన్‌హౌస్‌పేటలో ఎక్కడా పార్కింగ్ స్థలాల్లేవు
- ఫలితంగా నిలిచిపోతున్న వాహనాలు

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ నరకాన్ని చూపిస్తోంది. ట్రంక్‌రోడ్డులో ఎంజీమాల్ నుంచి కనకమహల్ వరకు ట్రాఫిక్‌తో పాటు రోడ్డుపై వాహనాల పార్కింగ్‌తో వాహనచోదకులకు నరకం కనిపిస్తోంది. అవసరం ఉన్నా.. లేకపోయినా జనం కార్లలో వచ్చి ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు. దీనికి తోడు నగరస్థాయికి మించి ఆటోలు అత్యధికంగా ఉన్నాయి. టౌన్ బస్సులు అయితే రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ షడన్‌గా నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో వెనుక వచ్చే వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా ట్రంక్‌రోడ్డులో షాపింగ్‌మాల్స్‌కు సంబంధించి పార్కింగ్ స్థలాల్లేవు. హోటల్స్, దుకాణాలతో పాటు షాపింగ్ మాల్స్ ముందు కార్లు, బైక్‌లు పార్కింగ్ చేస్తున్నారు. ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ వద్ద నుంచి సీఎంఆర్ షాపింగ్ మాల్ వరకు వాహనాలు నిలుపరాదని పోలీసులు నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేసినా వాహనదారులు మాత్రం తమకు రూల్స్ వర్తించవన్నట్టుగా రోడ్లపై నిలిపివేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారు. ఇక స్టోన్‌హౌస్‌పేట, ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతాల్లో రోడ్లపై ఆటోలు, వాహనాలు నిలిపివేయడంతో బైక్‌పై కాదు.. కనీసం నడిచిపోవడానికి దారి దొరకని పరిస్థితి ఉంది. పొగతోట ప్రాంతంలో ఆస్పత్రులు ఎక్కువగా ఉంటాయి. అయితే ఆ ప్రాంతంలో రోడ్లపైనే కార్లను నిలిపివేయడంతో చిన్న చిన్న వీధుల్లో కూడా ముందుకు పోలేని పరిస్థితి నెలకొంది. అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రించకపోవడంతో కిలోమీటరు దూరం వెళ్లాలంటే కనీసం అర్ధగంటకుపైనే సమయం పడుతోంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు





కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డుపై అడ్డంగా నిలిపిన వాహనాలు, టంకరోడ్డు వద్ద రోడ్డుపై నో పార్కింగ్ ప్రదేశంలో నిలిపిన వాహనాలు

కార్పొరేషన్ పీజీఆర్‌ఎస్ రద్దు

నెల్లూరు(బారకాసు) : భారీ వర్షాలు, తుఫాన్ హెచ్చరికల కారణంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్‌ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కమిషనర్ సూర్యతేజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు నేరుగా కార్యాలయానికి రావద్దని, అత్యవసరమైతే ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించారు.

ఇసుకను ఉచితంగా అందజేయాలి

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇసుకను అందజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. నగరంలోని సంతపేటలో ఉన్న సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇసుక దొరక్క సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయినా ఇసుక విషయంలో విఫలమైందన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షానవాజ్, సహాయ కార్యదర్శి సిరాజ్ పాల్గొన్నారు.

రొమ్ము కేన్సర్‌ను నియంత్రిద్దాం

నెల్లూరు(అర్బన్) : రొమ్ము కేన్సర్‌ను పూర్తిస్థాయిలో నియంత్రిద్దామని మెడికవర్ స్పెషాలిటీ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ పీఎస్‌ఆర్ ప్రియ తెలిపారు. రొమ్ము కేన్సర్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒక ప్రకటన ద్వారా కేన్సర్‌పై జాగ్రత్తలు తెలిపారు. 30 ఏళ్లు దాటిన మహిళలు ముందస్తు చర్యల్లో భాగంగా గడ్డలు ఏర్పడుతున్నాయో లేదో స్వీయ పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. క్రమం తప్పకుండా స్వీయ పరీక్షలు చేసుకోవడం ద్వారా కేన్సర్ గడ్డల గురించి తెలుసుకుని తగిన వైద్యం పొందడం ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. నొప్పిలేని గడ్డలు, పుండు, రొమ్ముపై చర్మం రూపం మారడం లాంటి లక్షణాలుంటే దగ్గరలోని వైద్యురాలిని సంప్రదించాలన్నారు. మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.

వేడుకగా విజయదశమి

- ముగిసిన శరన్నవరాత్రి మహోత్సవాలు
- ఆనందోత్సాహాలతో పార్వేట, నగరోత్సవాలు



నవాబుపేట మహాలక్ష్మి దేవస్థానంలో..



గాంధీనగర్‌లోని వైభవలక్ష్మి ఆలయంలో..



వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో..



నవాబుపేట ధర్మరాజస్వామి దేవస్థానంలో..



కోదండరామపురం మహాలక్ష్మి దేవస్థానంలో..



శేషవాహనంపై శ్రీనివాసుడు

నెల్లూరు(బృందావనం) : నగరంలో వేడుకగా జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువైన జగదాంబను భక్తులు దర్శించుకుని ప్రణమిల్లారు. శమీపూజ, పార్వేట, నగరోత్సవాల్లో భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

- రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. శమీపూజ, పార్వేట, నగరోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆల్తూరి గిరీష్‌కుమార్‌రెడ్డి, మహేష్‌కుమార్ రెడ్డి, నెల్లూరు రవీంద్రరెడ్డి, బోగు కార్తీక్‌చరణ్ వ్యవహరించారు.
- ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు ఇరుకళల పరమేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా సీహెచ్.కళాపరమేశ్వర్, ఈ.నిఖిల్, కె.సుధీర్‌రాజ్, ఎ.శ్రీనివాసులురెడ్డి కుటుంబసభ్యులు వ్యవహరించారు.
- మూలాపేటలోని శ్రీకృష్ణధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు మహిషాసురమర్దని అలంకారంలో దర్శనమిచ్చారు. మూలవర్లకు అభిషేకం, పూలంగిసేవ, పల్లకిసేవలు విశేషంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా ఎన్.గోపిఆచారి, పి.రామచంద్రారెడ్డి, పి.శ్రీధర్, వి.వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు వ్యవహరించారు. అనంతరం పార్వేట ఉత్సవం నిర్వహించారు.
- నవాబుపేటలోని శ్రీకృష్ణధర్మరాజస్వామి దేవస్థానంలో పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఉభయకర్తలుగా నవాబుపేట నాయీబ్రాహ్మణ మిత్ర మండలి వ్యవహరించింది.
- స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శనివారం శమీపూజ, మూలవర్లకు పూలంగిసేవ, రాత్రి నగరోత్సవం జరిగింది. ఆదివారం ఉదయం వసంతోత్సవం, సాయంత్రం దర్బారు అలంకారం నిర్వహించారు. అమ్మవారు బంగారుచీరలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కొనగళ్ల సత్యనారాయణ, మాగులూరి విష్ణునిఖిల్, సరాబు కాంతారావు, పేరకం అన్నపూర్ణమ్మ, ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్, పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు, కుటుంబసభ్యులు వ్యవహరించారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శమీపూజ, పూలంగిసేవ జరిగింది. ఉభయకర్తలుగా టి.సుబ్బారెడ్డి, బి.మధుసూదన్‌రెడ్డి, ఎన్.శ్రీనివాసులు దంపతులు వ్యవహరించారు.
- కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా ఎ.వెంకటరమణనాయుడు, నాగరాజమ్మ, ఆర్.ప్రవీణ్, బాలసాయి బిందుమాధవి, ఎ.వాసవి, విశ్వ, కార్తీక్ వ్యవహరించారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో విశేష పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా కె.బలరామసుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులు వ్యవహరించారు.
- విరాట్‌నగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఎ.విజయకుమార్‌ఆచారి, కె.సుందరయ్య ఆచారి, ఎం.శ్రీనివాసులు ఆచారి, ఆర్.చంద్రాచారి, వై.బ్రహ్మతేజ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.
- వేదాయపాళెం గాంధీనగర్‌లోని కృష్ణమందిరంలో ఉన్న వైభవలక్ష్మి ఆలయంలో అమ్మవారు విజయలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఎస్.విజయరామరాజు, ఆర్.శ్రీనివాసులు, బీవీ రాఘవేంద్ర దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు భ్రమరాంబికాదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా దివి శివకుమార్ దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని కామిశెట్టి మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు విజయలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా డాక్టర్ వేమిరెడ్డి ఇందిర వ్యవహరించారు.
- సుజాతమ్మకాలనీలోని అష్టలక్ష్మి ఆలయంలో పూర్ణకళా రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా సి.చెంచురత్నం, కె.తిరుమలరావు, జి.విజయభాస్కర్‌రావు వ్యవహరించారు.
- సంతపేట కంసాలివీధిలోని భ్రమరాంబ సమేత శ్రీహరిహరనాథ స్వామి దేవస్థానంలో విశేషాలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా టి.సుధాకర్‌రావు దంపతులు వ్యవహరించారు.
- సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ఎస్.చంద్రయ్య వ్యవహరించారు.

ఎస్పీ కార్యాలయంలో..



కుటుంబంతో కలిసి పూజలు చేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

నెల్లూరు(క్రైమ్) : ఎస్పీ జి.కృష్ణకాంత్ తన కార్యాలయంలో విజయదశమి వేడుకలను శనివారం నిర్వహించారు. ఎస్పీ క్యాంపు కార్యాలయం, ఎస్బీ, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్, డీపీఓలోని ఎంటీఓ విభాగంలో వాహన, ఆయుధ పూజలు జరిగాయి. ఎస్పీ తన కుటుంబంతో వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పోలీస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణకాంత్ మాట్లాడుతూ చెడుపై విజయానికి నాందిగా విజయదశమి పండగను జరుపుకుంటున్నామన్నారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై వెంకటేశ్వరస్వామి

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారికి పూలంగిసేవ, శమిపూజ నిర్వహించారు. రాత్రి స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఊంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఉభయకర్తలుగా మంచికంటి వెంకటేశ్వర్లు- లావణ్య, వెంకయ్య- రమణమ్మ, కిశోర్‌బాబు- వెంకటసుకన్య, నరసింహారావు- సామ్రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు- లక్ష్మమ్మ, సుబ్బారావు- విజయ దంపతులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ దొరసాల నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా యూత్ రిట్రీట్



భక్తి గీతాలను ఆలపిస్తున్న డౌనీహాల్ యువత

నెల్లూరు(బృందావనం) : బాప్టిస్టు చర్చి డౌనీహాల్ వార్షిక యూత్ రిట్రీట్‌లో ఆదివారం యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక వీఆర్సీ సెంటర్ వద్ద ఉన్న చర్చిలో శనివారం జరిగిన కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ కె.శ్యాంసన్‌కుమార్, గుంటూరు ఎఫ్ఎంపీబీ మిషనరీ రెవరెండ్ కె.ప్రశాంత్‌కుమార్‌లు వాక్యోపదేశం చేశారు. బైబిల్ క్విజ్, గేమ్స్, స్కిట్స్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డౌనీహాల్ యువత ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. చైర్మన్ సురేంద్ర, కార్యదర్శి గుర్రం అరుణ్ కుమార్, యూత్ డైరెక్టర్ సంజయ్, జానీజో, విజయపాల్, సునీల్, మహేష్, వివిధ సంఘాలకు చెందిన యువత పాల్గొన్నారు.

ఇంజినీర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



నెల్లూరు(వీఆర్సీసెంటర్) : ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమో ఇంజినీర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. నగరంలోని మాగుంట లేఅవుట్‌లోని కింగ్స్‌కోటి గెస్ట్ ఇన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా టి.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పి.దామోదర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టీవీ రాంప్రసాద్, కోశాధికారిగా ఎన్.గిరిధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జమీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీంతో పాటు నెల్లూరు నగరం, రూరల్, కోవూరు, ఆత్మకూరు, కావలి డివిజన్లకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం జిల్లాలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కేవీ శేషారెడ్డి, డిస్కం కార్యదర్శి చంద్రశేఖరం, ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



నెల్లూరు(బృందావనం) : దసరా పండగను పురస్కరించుకుని వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షుడు, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 14వ డివిజన్‌లోని నగరపాలక సంస్థకు చెందిన 31 మంది పారిశుద్ధ్య కార్మికులకు శనివారం నూతన దుస్తులను పంపిణీ చేశారు. గత నాలుగేళ్లుగా కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రతాప్‌రెడ్డి వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

అన్నదానం



నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని 53వ డివిజన్ వెంకటేశ్వరపురం పునరావాస కాలనీలో ఉన్న పోలేరమ్మ ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ డివిజన్ ఇన్‌చార్జి వెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. బ్రహ్మారెడ్డి, చంద్ర, శివారెడ్డి, విజయ్‌మోహన్, శ్రీనివాసులురెడ్డి, సలాం, కల్యాణ్, నాని, సూరి, వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

ఎస్‌టీపీ, డంపింగ్ యార్డు పరిశీలన



ఎస్‌టీపీని పరిశీలిస్తున్న కృష్ణయ్య, కమిషనర్

నెల్లూరు(బారకాసు) : అల్లీపురం వద్ద ఉండే మురుగునీటి శుద్ధి కర్మాగారం(ఎస్‌టీపీ)ను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ కలిసి ఆదివారం పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డును అలాగే అక్కడి నుంచి నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలోని వెహికల్ షెడ్‌కు వెళ్లి చెత్త తరలింపు వాహనాలను తనిఖీ చేశారు. ఇంజినీరింగ్ విభాగం, పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, ఎల్అండ్‌టీ పాల్గొన్నారు.

సర్వేపల్లి సిస్టర్స్‌కు పురస్కారం

నెల్లూరు(బృందావనం) : నెల్లూరుకు చెందిన సర్వేపల్లి సిస్టర్స్ డాక్టర్ శ్రేయ, రాజ్యలక్ష్మిలకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అవధూత దత్తపీఠం ఆస్థాన విదూషీ బిరుదును శనివారం హైదరాబాద్‌లో అందజేశారు. గత వారం రోజులుగా దత్తపీఠంలో సంగీత కచ్చేరి చేసిన సందర్భంగా పురస్కారాన్ని అందజేశారని అవధూత దత్తపీఠం నెల్లూరుశాఖ నిర్వాహకుడు డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ ఆదివారం తెలిపారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(సెంట్రల్) : ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆదివారం నెల్లూరులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

బ్రోచర్ ఆవిష్కరణ

నెల్లూరు సిటీ : రూరల్ మండలంలోని పెద్ద చెరుకూరు వద్ద నూతనంగా నిర్మించిన అంజనీ శ్రీకరం వెంచర్ బ్రోచర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీయ రియల్ ఎస్టేట్ ప్రైవేటు లిమిటెడ్ సీఎండీ డాక్టర్ బాబు అగస్టన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు లేఅవుట్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కార్పొరేటర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్‌కు సన్మానం



నెల్లూరు(బృందావనం) : అంతర్జాతీయ పాస్టర్స్ అప్రిసియేషన్ డేను పురస్కరించుకుని బాప్టిస్టు చర్చి డౌనీహాల్ పాస్టర్ రెవరెండ్ కె.శ్యాంసన్ కుమార్, రెవరెండ్ హుల్దా శ్యాంసన్‌కుమార్ దంపతులను సన్మానించారు. స్థానిక వీఆర్సీ సెంటర్ వద్ద ఉన్న చర్చిలో ఆదివారం జరిగిన ఆరాధనలో సంఘ కార్యదర్శి జి.అరుణ్‌కుమార్ నేతృత్వంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంఘ పెద్దలు నిర్మల సుధాకర్, నిర్మణ మణిరావు, డాక్టర్ రాజకుమారి, అనితారాయ్, పీజేడీ కృపాల్, కృపారాజన్, బిల్లీ శ్యాంసన్, కె.వరప్రసాద్, సంజయ్, వివిధ విభాగాల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.